# గోపి!!

★



రచయిత్రి: విజయశ్రీ

ఇంటర్ పరీక్షా హాలులో—విద్యార్థులలో కొందరు సమాధానాలు వచ్చినవి చకచక రాస్తూ పోతున్నారు. జ్ఞాపకం చేసినవి రాక తికమకపడుతూ దిక్కులు చూస్తూ ఏమీ తోచక ఏదో రాస్తున్నారు. ఏమీ చదవలేని వారు ఆన్సర్స్ రాస్తున్నవాళ్ళను చూస్తు విస్తు పోతూ 'వచ్చేసారికి బాగా చదువాలి' అని అనుకుంటున్నారు. మరి అనుకోవడం మాత్రమేనేమో — ప్రక్కవాడి పేపర్‌లోకి చూస్తు ఏమైనా కనిపిస్తుందేమోనని నిక్కి ప్రక్కకు వంగి, ఇన్‌విజిలేటర్ చూపులను గమనిస్తు యాతనపడుతూ కనబడింది రాస్తున్నారు మరి కొందరు. ఇన్‌విజిలేటర్‌గా ఉన్న లెక్చరర్ రంగారావ్ విద్యార్థులందరిని అటూనిటూ నడుస్తు పరికిస్తున్నాడు. బూట్ల సవ్వడి, అక్కడక్కడ వినిపిస్తున్న గుసగుసలు తప్ప అంతా నిశ్శబ్ధంగా ఉంది. 'నో మర్‌మరింగ్—సైలెన్స్' అన్న మాటలకు గుసగుసలాడేవాళ్ళు ఉలిక్కి పడుతున్నారు. ఇంతలోనే గంట మ్రోగింది—వాచీ చూసుకున్నాడు రంగారావ్.

'ఇంకా అరగంటే వుంది. టయిం వేస్టు చేయకండి, వచ్చింది తొందరగా రాసేయండి' విద్యార్థులవైపు చూస్తు అన్నాడు.

ఈ పాటికి కొందరు ఆన్సర్ పేపర్స్ ఇచ్చి వెళ్ళారు: రాసేవాళ్ళు రాస్తునే వున్నారు. టయిం అయిపోవచ్చిందని గభగభా రాసేస్తున్నారు.

గోపీ ఆన్సర్ పేపర్ పూర్తిచేసి, ప్రశ్నలకు జవాబుల ఆయా నెంబర్లు, రూల్ నెంబర్ చూసికొని రాసిరాసి అలసిపోయిన కలాన్ని సేద తీర్చుకోమంటూ జేబులో పెట్టుకొని మెల్లగా అడుగులువేస్తు లెక్చరర్ దగ్గరికి వచ్చి అందించి, ఒక్కమారు తోటి విద్యార్థుల కేసి చూసాడు. అతని చూపులు తన వెనుకనే కూర్చున్న అనురాధవైపు మళ్ళాయి. చిరుకోపంగా గోపీకేసి చూసి తను రాసేదేమో రాస్తుంది. కాని, గోపీ, అలాగే చూస్తుండిపోయాడు.


అనురాధ చాల అందంగా ఉంటుంది. ఆమెకు ప్రేమ లేఖ వ్రాసి విఫలులు అయిన వారు లేకపోలేదు. మంచివాళ్ళతో స్నేహం చేయడం, వారితో మంచిగా మాట్లాడటానికి ఇష్టపడుతుంది. కొందరి సహాధ్యాయులలో అగుపిస్తున్న చిల్లర పనులు, వెర్రిచేష్టలంటే ఈసడించుకుంటుంది. తనను హేళన చేసే

MAHENDRA


పంపులు - మోటారులు

మీరు...

ఎక్కువ పంటలు పండించుటకు



మహేంద్ర



పంపులు మరియు మోటారులను అమర్చండి.

"మహేంద్ర" ఎలెక్ట్రిక్ మోటారులు మరియు సెంట్రీఫ్యూగల్ పంపులు సింగిల్ ఫేస్, 3. ఫేస్ మోనోబాక్స్ కప్పల్డ్ పెట్ మరియు బెల్ట్ పంపులు అన్ని సైజులలోనూ దొరుకును.

ఆంధ్ర ప్రభుత్వము వారిచే తక్కావి కంతులలో అంగీకరించబడినది.

వివరములకు

ఫోన్: 30138. గ్రాం: "మహీపంప్"

**MAHENDRA**
**ENGINEERING WORKS**
**Coimbatore - 641037.**

వారిపై ప్రిన్సిపాల్‌కు వెంటనే కంప్లయింట్ ఇవ్వడం చేస్తుంది.

'గోపీ ఏమాలోచిస్తున్నావు? నీ ఆన్సర్ పేపర్ ఇచ్చావుగా—ఇక నీవెళ్ళొచ్చు' అన్న లెక్చరర్ రంగారావ్ మాటలకు ఉలిక్కిపడి అందరివైపు ఒకసారి కలియజూసి సిగ్గుపడి బయటికి నడిచాడు.

అనురాధ చుట్టూ గోపీ ఆలోచనలు తిరుగుతున్నాయి. అరగంట క్రితం అనురాధ అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పాలనివుండె. కాని, పరిస్థితులు అనుకూలంగా లేనందువల్ల జవాబు చెప్పలేకపోయాడు.

సమాధానం ఎలాగయినా అందించాలని ఆలోచిస్తున్నాడు. తళుక్కున ఒక మెరుపులాంటి ఆలోచన వచ్చింది. వచ్చిన ఆలోచన శోచనీయంగా ఉన్న ఆ పని చేయదలుచుకున్నాడు. వెంటనే తన దగ్గరవున్న కాగితంపై సమాధానం వ్రాసి, దాన్ని ఉండగా మడిచి, హాలు దగ్గరికి మెల్లగా వచ్చి కిటికీవైపుగుండా ఎవ్వరు చూడని సమయంలో అనురాధవైపు విసిరాడు. అది వెళ్ళి ఆమె రాస్తున్న క్లిప్ బోర్డుపై పడగానే బిత్తరిపోయి దాన్ని చూసి—

'సార్! ఈ చీటిని ఎవరో బయటినుండి విసిరేసారు' అంటూ లెక్చరరు కిచ్చింది అనురాధ.

వెంటనే ఆ లెక్చరరు కిటికీలోంచి బయటికి చూడగా వెనుదిరిగి వెళ్తున్న గోపీ అగుపించాడు. ఆ చీటి విసిరివేసింది గోపీయేమోనని అనుమానం వచ్చి ఆశ్చర్యంతో కనుబొమలు ముడిపడ్డాయి. అప్పుడే ప్యూన్‌తో గోపీని పిలిపించాడు. క్లాస్ రూముకు తడబడుతున్న

అడుగులతో సావధానంగా తలవంచుతూ వచ్చాడు గోపీ.

'ఇది తమరి పనేమో?' అంటూ లెక్చరరు రంగారావ్ కోపంగా గుడ్లురిమి చూశాడు. అబద్ధమాడితే ఏం ప్రళయం ముంచుకొస్తుందోనని తలచి అవునని తలవూపాడు భయంతో.

గోపీ చేసిన ఈ మొదటి తప్పుకు వేరే లెక్చరరు అయినచో విడిచిపెట్టేవాడేమోగాని, రంగారావుమాత్రం అలా కాదు. ఆ కాలేజీలో రంగారావు లెక్చరరు అంటే హడల్. స్టూడెంట్సని వణికించుకోగలడు. అందుకే ఇలా చేసిన గోపిని మిగతా పరీక్షలకు హాజరు కావద్దంటూ హెచ్చరించి ప్రిన్సిపాల్‌కు రిపోర్టిచ్చాడు. ప్రాధేయపడినా లాభం లేకపోయింది.


అనుకోని ఈ వైపరీత్యం జరిగినందుకు గోపీ గుండెలు భయంతో కొట్టుకోసాగాయి. బాధలో కృంగిపోయాడు. అనురాధవైపు బాధగా దీనంగా చూశాడు గోపి. ఆశ్చర్యంగా జాలిగా అతనివైపు చూసింది. ఇక అక్కడ వుండలేక తిరుగు ముఖంపట్టి అడుగులో అడుగు వేస్తు నడుస్తున్నాడు.

చిన్ననాటినుండి అల్లారు ముద్దుగా పెంచు తల్లి, పొరుగింట్లో వంటలు, చాకిరీచేస్తు బాధలను భరిస్తు తనకు ఉన్న ఒక్క కొడుకుని గొప్పవాణ్ణి చేయాలనే లక్ష్యం పెట్టుకొని కొడుకుకు కావలసిన పనులను చూస్తు ఎంతగానో కష్టపడుతుంది. కొడుకుపై ప్రేమలో కష్టాలను మరచిపోతుంటాది. అలాంటి తల్లికి ఈ విషయం తెలిస్తే ఎంత బాధపడుతుందోనని ముఖం చూపెట్ట దలచుకోలేక నిర్లిప్తంగా పెదవి విరిచి శూన్యంలోకి చూస్తున్నాడు.

అప్పుడే దూరంనుండి రైలు వస్తున్న కూత వినిపించింది. గాఢమైన ఒక్క నిట్టూర్పు విడిచి రైలు పట్టాలవైపు నడక వేగంగా సాగించాడు.

★ ★ ★

ఎలాగైతేనేమీ చివరికి పావు గంట ఉందనగానే అనురాధ ఎదో పని ముగించుకోవాలన్న తపనతో ఆన్సరు పేపరు ముగించింది. ఇచ్చాక కొద్దిసేపటికి గంట గణగణ మ్రోగింది. మిగిలిన విద్యార్థులదగ్గరనుండి ఎదో కొంప మునిగిపోయిందన్న హడావిడిచేస్తు ఆన్సరు పేపర్సు లాక్కుసుకుంటున్నాడు రంగారావు. కాలేజి గేటునుండి విద్యార్థులలో కొందరు ఉత్సాహంగా మరి కొందరు పాలిపోయిన నిరుత్సాహంగా వచ్చేస్తున్నారు.



అందులో అనురాధకు పేపరు బాగానే చేశానన్న సంతోషం లేకపోగా, ఏదో బాధ ఆవరించింది. మెల్లగా అడుగులు వేస్తు నడుస్తుంది. ఆలోచనలు గోపిమీదికే పోతున్నాయి. అయితే అది గోపి విశిరేశాడా—అయినా అలా ఎందుకుచేశాడు? నిజమే, తనూ ఒక ప్రశ్నకు జవాబులు చెప్పమంది, అప్పుడు ఏమీ మాట్లాడలేక పోయాడతను. తను బాధపడుతుందేమోనని అలా చేశాడేమో? కాని ఆ విసిరివేసింది ఎవరో అనుకుంది. అయినా—అప్పుడప్పుడు పోకిరి వెధవలు రాసే ప్రేమ (పిచ్చి) లేఖ అనుకుంది. అందుకే అలా చెప్పగలిగింది. లేకపోతే, గోపీ అని తెలిస్తే — ఊహుఁ అలా చెప్పకపోయేది. కాలికి చిన్నరాయి తగలడంతో ఆలోచనల నుండి తేరుకుంది.


ఆ కనిపిస్తున్న మూల మలుపులోనే గోపి ఇల్లు ఉంది. గోపికి క్షమాపణ చెప్పుకోవాలనిపించింది—కాని క్షమిస్తాడా! ఏదో లోలోపల భయంలాంటిది కలిగింది.

గోపి ఇంటికి చేరుకుంది అనురాధ. గోపి తల్లి పక్కింటి మంగమ్మతో ఏవో విషయాలు మాట్లాడుతుంది. చివరికి కొడుకు విషయం గూడ వచ్చింది.

'మావాడు శ్రద్ధగా చదువుకుంటాడు మంగమ్మా! వాడేదో చిన్న ఉద్యోగం చేస్తూ సంపాదిస్తే బ్రతకాలని ఉంది. ఆ ఆశతోటి వాణ్ణి కష్టపడుతూ చదివిస్తున్నాను' అంది గోపి తల్లి లక్ష్మి.

'పిల్లవాడు ఛాలా హుషారైనవాడు. మంచిగానే చదువుకుంటా ననుకుంటా — ఈ చదువు అయిన తరువాత మా ఆయనకు చెప్పి ఎక్కడన్న చిన్న ఉద్యోగం చూడమని చెపుతాలే' అంది. మంగమ్మ మొగుడికి ఆ ఊళ్లో పలుకుబడివుంది.

సంతోషంతో తలవూపింది లక్ష్మి.




మేము అతినూతనమైన యంత్రసాధనములను అమర్చి అతి సరసమగు, అత్యాకర్షణీయముగా, నేత్రానందకరమైన, జంకాళాలు మరియు బెడ్ షీట్లను తయారుచేస్తున్నాము. మహాశయులు మాకు చేయూతనిచ్చి అత్యధికముగా ఆర్డరు ఇవ్వవలెనని కోరుచున్నాము. మీ ఆర్డరును వెంటనే గమనించి సప్లై చేయుదుము.

(ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే)

**Sivakumar Industrials**

BHAVANI - 638301

P. B. No. 38 Tel.: "JAMAKALAM"

Phone No. 265


'పరీక్ష అయిపోయిందేమో పిల్లలు వస్తున్నట్టున్నారు. మరి నీకొడుకు రాలేదేంటి?' మంగమ్మ అడిగింది. 'వస్తున్నాడేమో' ఈ మాటలన్నీ ద్వారం పక్కనే నిల్చొని వింటున్న అనురాధ గతుక్కుమంది. ఇంట్లోకి వెళ్ళి 'మీ గోపి ఇంక రాలేదా?' అంది. 'రాలేదమ్మా' 'నాకన్న ఓ అరగంట ముందే వచ్చాడుగదా!' లోలోపల అనుకున్నట్లుగానే అంది.

'కాలేజీ వదలగానే వెంటనే ఇంటికి వస్తాడు, ఎక్కడికీపోడు' అన్న లక్ష్మి మాటలకు అనురాధకు ఏదో దిగులు కలిగింది, ఇక అక్కడ వుండలేక ఇంటి దారిపట్టింది.


గోపిని ఆ లెక్చరర్ కోపగించుకున్న తీరు, తరువాత పరీక్షలను ఇవ్వకుండ సస్పెండు చేయడం, దీనంగా చూస్తున్న గోపి చూపులు స్మృతిపథంలో లీలగా కనబడసాగాయి, గోపి ఇంటికి రాలేదని అనురాధకు ఆశ్చర్యంవేసింది, ఇదంతా తనవల్లే జరిగింగదని బాధపడసాగింది.

అనురాధ ఇంటికి చేరుకుంది, అలిసిపోయి వచ్చిన కూతురుకి భోజనం వడ్డించింది తల్లి, కాని అనురాధకు అన్నం సహించలేదు, కూతురు అన్నం తినకపోవడంచూసి 'ఏమైందమ్మా?' విషయం ఏమిటో తెలుసుకోవాలని అడిగింది, 'ఏమీ కాలేదు' తేలిగ్గా అనేసింది. కాని కూతురి ముఖంలో బాధ ప్రస్ఫుటం అవడంచూసి తిరిగి ప్రశ్నించింది, చెప్పనా— వద్దా అనే సంశయంలోపడి చివరికి ఏలాగో జరిగిన విషయం తల్లిదండ్రులకి తెలియజేసింది, గోపిపైన సానుభూతి చూపుతూ 'అయ్యో! పాపం' అనగలిగారు.

ఎలెన్
ELLEN మోటార్లు మరియు పంపులు
ఆంధ్ర ప్రభుత్వముచే అధికారము పొందియున్నది.



Manufacturers of:
Single Phase Motors, 3 Phase Motors Centrifugal Pumps, Domestic Pumps, Domestic Mono Blocks and Jet Pumps, Jet Mono Blocks.




FOR PARTICULARS
ELLEN INDUSTRIES
Peelamedu, Coimbatore-641004.
: బ్రాంచి :
ఎలెన్ ఇండస్ట్రీస్
7-8-177, ఘన్‌మండి, సికిందరాబాదు-3 (ఎ.పి.)

గోపి ఇంకనూ ఇంటికి రాలేదన్న విషయం ఆ మరుసటి రోజున తెలిసింది. అనురాధకు భయంతోబాటు బాధ కలుగసాగింది, ఆ మూడు రోజులు గోపి జాడలేవీ కనిపించ లేదు, జరిగిన విషయం తెలుసుకున్న గోపి తల్లి, కొడుకు ఎంతటి అఘాయిత్యం చేశాడేమోనని విలవిల్లాడ సాగింది, కొడుకు కనిపించకపోయేసరికి బెంగ పెట్టుకుంది.

అనురాధ ఎలాగో మిగతా పరీక్షలు ఇచ్చేసింది. పరీక్షలనంతరమే అనురాధను జ్వరం పట్టుకుంది. నిద్రలో గోపి! గోపి! అంటూ కలవరించసాగింది. ఈ మూడు రోజులకే అనురాధను నీరసం ఆవరించింది, బిడ్డ పరిస్థితికి తల్లిదండ్రులు బెంబేలుపడ్డారు, డాక్టరుచేత చూపించి మందులు వాడించసాగారు.

గోపితల్లి కొడుకేమయ్యాడోనని విలపించ సాగింది. ఏమీ పనులు చేయలేకపోతుంది. ఎప్పుడూ కొడుకుపైనే ధ్యాస. పాపం! ఆ తల్లి హృదయం ఒక్కగానొక్క కొడుకు ఇంటిలో లేనందుకు ఎంతో బాధపడుతున్నది. పక్కింటివాళ్ళు జాలిచూపుతూ ఓదారుస్తున్నారు. ఇంటిపనులలో సాయపడుతున్నారు. ఆ తల్లి—కొడుకు రాకకై పరితపిస్తూ ఎదురుచూస్తుంది.

మందులు వాడుతుండడంవల్ల కాస్త జ్వరం తేలిగ్గా అయింది అనురాధకు. గోపి ఇక రాడా? ఇంత విషమ పరిస్థితికి తనే కారణమేమో? తనుచేసిన ఈ పాపానికి నిష్కృతి లేదా? గోపియే ఉంటే తన మనసు అతనికై ఇలా పరితపించేది. కాదేమో! మరెందుకవుతుంది—గోపి కనిపించకపోయేసరికి అతనిపై ప్రేమ మరింతగా ఎక్కువ కావచ్చింది. ఆ రోజు తననుగురించి అతడు ఏమనుకున్నాడో!

(సశేషం)


## కావలెను

మా ఫ్యాన్సీసిల్కు బార్డరు మరియు కాటన్ కార్పెట్లు మరియు బెడ్‌షీట్లకు కమిషన్ పద్ధతి మీద ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను.

ఎల్. ఐ. సి. ఏజెంట్లు మరియు టార్పాలిన్ ఏజెంట్లు, రిటైరయినవాళ్ళుకూడా దరఖాస్తులు పంపవచ్చును. వివరములకు:-

**GOMATHI TEXTILES**

**BHAVANI - 638301**



ఫోన్ నెం.: 21386

